దేశాభివృద్ధికి పల్లెలే పట్టుగొమ్మలు

- ఎంపీ డీకే అరుణ, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి
- రూ.44.50లక్షలతో సీసీరోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన



వేపూర్‌లో సీసీరోడ్డుకు శంకుస్థాపన చేస్తున్న ఎంపీ, ఎమ్మెల్యే

హన్వాడ, ఏప్రిల్ 10: దేశా భివృద్ధికి గ్రామాలే పట్టుగొమ్మలుగా నిలుస్తాయని ఎంపీ డీకే అరుణ, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని టంకర, వేపూర్‌లో ఎన్ఆర్‌జీఎస్ నిధులు రూ.44.50లక్షలతో సీసీరోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ముందుగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రతి గ్రామానికి రవాణా సౌకర్య కోసం రోడ్లు వేయడం జరుగుతుందన్నారు. గ్రామాలకు రోడ్లు ఉంటే అన్నిసౌకర్యాలు అందుబాటులో ఉంటాయన్నారు. కేంద్ర ప్రభుత్వం సహకారంతో గ్రామాలను అభివృద్ధి చేస్తామన్నారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ.. కలసికట్టుగా ఉండి గ్రామాలను అభివృద్ధి చేసు కోవాలన్నారు. పనులు నాణ్యతగా చేపట్టి త్వరగా పూర్తి చేయాలన్నారు. అలాగే ఎమ్మెల్యే నాయినోనిపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. దళారులకు ధాన్యం అమ్ము కోవద్దని ప్రభుత్వం కేంద్రాలల్లోనే విక్ర యించాలని తెలిపారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ మల్లు నర్సింహా రెడ్డి, డీసీసీ కార్యదర్శి సిరాజ్‌ఖాద్రి, తాసీల్దార్ కిష్ట్యానాయక్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జనరల్ దవాఖానలో మదర్ మిల్క్ బ్యాంక్

మహ బూబ్‌నగర్, ఏప్రిల్ 10: పాలమూరు జనరల్ దవాఖానలో మదర్ మిల్క్ బ్యాంక్‌ను ఎంపీ డీకే అరుణ, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, కలెక్టర్ విజయేందిర బోయి గురువారం ప్రారంభించారు. దవాఖానలోని మాతా శిశు దవాఖాన కేంద్రంలో సుశేణ హెల్త్ ఫౌండేషన్ సహకారంతో దవాఖానలో ఏర్పాటు చేసిన ధాత్రి సమగ్ర లాక్టేషన్ యాజమాన్య సెంటర్, మదర్ మిల్క్ బ్యాంక్‌ను ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ఎంపీ, ఎమ్మెల్యే, కలెక్టర్‌లు ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజల్వన చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ సంపత్‌కుమార్ సింగ్, డీఎంహెచ్‌వో కృష్ణ, దవాఖాన వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం

- నారాయణపేట ఎమ్మెల్యే పర్ణికారెడ్డి

అంబులెన్స్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే, ఎస్పీ

నారాయణపేట టౌన్, ఏప్రిల్ 10 : లయన్స్ క్లబ్ చేపడుతున్న సేవలు అభినంద నీయమని ఎమ్మెల్యే పర్ణికా రెడ్డి కలెక్టర్ సిక్తాపట్నాయక్, ఎస్పీ యోగేశ్ గౌతమ్ అన్నారు. గురువారం బాలాజీ గోల్డ్ అండ్ సిల్వర్ ప్రైవేట్ లిమిటెడ్, కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ, లయన్స్ లైఫ్ చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ హరినారాయణ భట్టడ్ నేతృత్వంలో పట్టణంలోని ఎర్రగుట్ట వద్ద ఉన్న కస్తూర్బా గాంధీ విద్యార్థులకు రూ.5లక్షల విలువ చేసే బెడ్స్‌ను అందజేశారు. అదేవిధంగా మహంకాళీ వీధిలో హరినారాయణ భట్టడ్ నివాసంలో రూ.5లక్షలతో ఏర్పాటు చేసిన కంప్యూటర్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. అదేవిధంగా రూ.7లక్షలు50 వేలతో తెచ్చిన అధునాతన అంబులెన్స్ వాహనాన్ని ఎమ్మెల్యే, ఎస్పీతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సభ్యులు సేవా దృక్పతంతో ఏర్పాటు చేసిన కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డీఎస్పీ లింగయ్య, డీసీసీ మాజీ అధ్యక్షుడు శివకుమార్‌రెడ్డి, బాలాజీ గోల్డ్ అండ్ సిల్వర్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ బబితా సాకేత్ భట్టడ్, లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ ఫస్ట్ గవర్నర్ సురేశ్ జగ్నానీ తదితరులు పాల్గొన్నారు.

దళారులను నమ్మి మోసపోవద్దు

- దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి



రావులపల్లిలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జీఎమ్మార్

భూత్పూర్/మూసాపేట(అడ్డాకుల)/దేవరకద్ర రూరల్(సీకుంట), ఏప్రిల్ 10: రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలంలోని పెద్దతండా, కప్పెట, పోతులమడుగు, రావులపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వరి ధాన్యాన్ని ప్రభుత్వమే మద్దతు ధర ఇస్తూ కొంటున్నట్లు తెలిపారు. ఏ-గ్రేడ్‌కు రూ.2320, బీ-గ్రేడ్ ధాన్యానికి రూ.2300లు ఇస్తుందని పేర్కొన్నారు. అనంతరం రావులపల్లిలో రేషన్ దుకాణంలో సన్నబియ్యం పంపిణీ చేశారు. అలాగే అడ్డాకుల మండలంలోని పలు గ్రామాల్లో ఎమ్మెల్యే అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అలాగే చిన్నచింతకుంట మండల ం వడ్డెమాన్, పల్లమర్రి, ఫర్దీపూర్, లాల్‌కోటలో గురువారం ధాన్యం కొను గోలు కేంద్రాలను ఎమ్మెల్యే జీఎమ్మార్ ప్రారంభించారు. కార్యక్రమంలో తాసీల్దార్ జయలక్ష్మి, సంచాయతీ కార్యదర్శులు, నసీర్, శ్రీకాంత్, ఏపీఎం హైమావతి తదితరులు పాల్గొన్నారు.

డీజేలు పెడితే కఠిన చర్యలు

నవాబ్‌పేట, ఏప్రిల్ 10: గ్రామాల్లో డీజేలు పెట్టి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై విక్రమ్ హెచ్చరించారు. పోలీస్‌స్టేషన్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయా గ్రామాల్లో వ్యక్తిగత శుభకార్యాలు, విందులు, వినోదాలు, ర్యాలీలకు డీజేలు అనుమతి లేదని తెలిపారు. పోలీస్‌శాఖ ఉన్నతాధికారులు ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసినట్లు వివరించారు. గ్రామాల్లోని అన్నివర్గాల వారు సహకరించాలని కోరారు.

'ఇందిరమ్మ' ఇండ్లకు ఉచిత ఇసుక

- కలెక్టర్ విజయేందిరబోయి
- రీచ్‌ల నుంచి సరఫరా చేయాలని ఆదేశాలు

అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ విజయేందిరబోయి

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, ఏప్రిల్ 10: ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు మన ఇసుక వాహనం ద్వారా ఉచితంగా ఇసుక సరఫరా చేయాలని కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ఇసుక సరఫరా, రెండు పడకగదుల లబ్ధిదారులకు కేటాయింపు, రేషన్‌కార్డుల దర ఖాస్తుల పరిశీలన, సీఎం ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారం తదితర అంశాలపై తాసీల్దార్లు, పోలీసు, సంబంధిత అధికారులతో సమావేశమ య్యారు. సందర్భంగా కలెక్టర్ మాట్లా డారు. గ్రామాల్లో ఇందిరమ్మ ఇంటి నిర్మా ణానికి లబ్ధిదారులకు కావాల్సిన ఇసుకకు పంచాయతీ కార్యదర్శి ధ్రువీకరించి తాసీల్దార్‌కు వివరాలు నివేదించాలన్నారు. ఇసుక వాహనంతో ప్రధానంగా సీసీకుంట మండలంలోని నెల్లి కొండి, చిన్నపడ్డేమాన్, అప్పంపల్లి, గూడూరు, మూసాపేట మండలంలోని పోల్కంపల్లి, అడ్డాకుల మండలంలోని కన్మనూరు, పొన్నకల్, రాచాల రీచ్‌ల నుంచి ఇసుక సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు. అక్రమ ఇసుక రవాణా అరికట్టేందుకు పోలీసు, రెవెన్యూ అధికారులు సమన్వయంతో పటిష్ట చర్యలు తీసు కోవాలని ఆదేశించారు. ఫిల్టర్ ఇసుక తయారీ అరికట్టేందుకు గట్టి చర్యలు తీసుకోవాలన్నారు. రేషన్‌కార్డులకు వచ్చిన దర ఖాస్తుల పరిశీలన వేగవంతంగా నిర్వహించాలన్నారు. డబుల్‌బెడ్ రూంలు ఇంకా కేటాయించని వాటికి లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేయాలని సూచించారు. సీఎం ప్రజావాణి ద్వారా వచ్చిన దర ఖాస్తులను ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలని ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ మోహన్ రావు, అదనపు ఎస్పీ రాములు, మైనింగ్ ఏడీ సంజయ్ కుమార్, గద్వాల ఏడీ వెంకటరమణ, ఆర్డీవో నవీన్, హౌజింగ్ పీడీ భాస్కర్, డీఎస్‌వో, డీఎం తదితరులు పాల్గొన్నారు.

వంద మొబైల్ ఫోన్ల స్వాధీనం

- బాధితులకు అప్పగించిన ఎస్పీ జానకి

బాధితురాలికి ఫోన్ అందజేస్తున్న ఎస్పీ జానకి

మహ బూబ్‌నగర్, ఏప్రిల్ 10: మహ బూబ్‌నగర్ జిల్లా టూటౌన్ పోలీసు స్టేషన్ పరిధిలో ఇటీవల కాలంలో చోరీకి గురైన 100మొబైల్ ఫోన్లను గుర్తించి, వాటిని బాధితులకు గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో అందజేసినట్లు ఎస్పీ జానకి తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మొబైల్ ఫోన్లు చోరీకి గురైతే సీఈఐఆర్ పోర్టల్‌లో తమ ఫోన్లను ట్రాక్ చేసి తిరిగి పొందే అవకాశం ఉందని వివరించారు. చోరీ జరిగిన వెంటనే ఫిర్యాదు చేస్తే మొబైల్ ఫోన్లను సాంకేతిక పరిజ్ఞానంతో గుర్తించవచ్చని, ఇది ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రగతిశీల టెక్నాలజీపై ఆధారపడిన ఒక గొప్ప సాధనమని చెప్పారు. సైబర్ మోసాలు, డిజిటల్ అరెస్ట్, ఓటీపీ, బ్యాంకింగ్ మోసాలు వంటి అంశాలపై వివరించారు. ప్రజల్లో ఉన్న అవగాహన స్థాయిని అంచనా వేయడానికి ఎస్పీ కొన్ని ప్రశ్నలు అడిగారు. సరైన సమాధానాలు ఇచ్చిన ఎల్కిచర్లకు చెందిన అడ్డాకల్ శివుడు బెస్ట్ సిటిజన్‌గా ఎంపికై ఎస్పీ చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకున్నాడు. ఫోన్‌ల రికవరీలో కృషి చేసిన సిబ్బందిని క్యాష్ రివార్డుతో సత్కరించారు. కార్యక్రమంలో ఏఎస్పీ రాములు, ఏఆర్ ఏఎస్పీ సురేశ్‌కుమార్, డీసీఆర్‌బీ డీఎస్పీ రమణా రెడ్డి, ఏఆర్ డీఎస్పీ శ్రీనివాసులు, టూటౌన్ సీఐ ఇజాజ్ ఉద్దీన్, ఆర్ఐ కృష్ణయ్య, రవి, ఎస్సై విజయ్ భాస్కర్, ఆర్ఎస్సై రవి, సిబ్బంది పాల్గొన్నారు.

బీసీ జాగృతిసేన అధ్యక్షుడిగా నిరంజన్

జడ్చర్ల టౌన్, ఏప్రిల్ 10: బీసీ జాగృతిసేన నియోజకవర్గ అధ్యక్షుడిగా బొల్లె మోని నిరంజన్ నియమాకమయ్యారు. అదేవిధంగా జడ్చర్ల మండలాధ్యక్షుడిగా గొడుగు నర్సింహులు, రైతు విభాగం జిల్లా అధ్యక్షుడిగా గోపాల్ ఎంపిక య్యారు. ఈ సందర్భంగా నూతనంగా నియమాకమైన నిరంజన్, నర్సింహులు, గోపాల్‌కు గురువారం జడ్చర్లలో బీసీ జాగృతి సేన రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణయాదవ్ చేతుల మీదుగా నియమాక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా నియమాక మైన వారు మాట్లాడుతూ.. బీసీల హక్కుల సాధన పోరాటానికి బీసీలందరినీ చైతన్యపర్చేందుకు కృషి చేస్తామన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలు అత్యధికంగా గెలిచేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో పట్టణాధ్యక్షుడు శివరాములు, కార్మిక విభాగం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు విజయ్‌కుమార్, శేఖర్, రాములు, గోపాల్ పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి

నారాయణపేట టౌన్, ఏప్రిల్ 10 : జిల్లాలోని గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న మల్టీపర్పస్ వర్కర్లకు పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు నర్సింహులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగు నెలలుగా వేతనాలు అందకపోవడంతో జీపీ కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు జీపీ కార్మికులు ఒక రోజుపనులు బంద్ చేసి సమ్మెలో పాల్గొంటారని తెలిపారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో డీఎల్‌పీవో సుధాకర్ రెడ్డికి సమ్మె నోటీసు అందజేశారు. కార్యక్రమంలో జీపీ యూనియన్ జిల్లా నాయకులు వెంకటయ్య, కృష్ణయ్య, రాజు, శ్రీను, గోపాల్, వడెప్ప తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన

మాగనూరు/కృష్ణ, ఏప్రిల్ 10: వడ్వాట్ జెడ్పీ, ప్రాథమిక పాఠశాలలో ఎంపీడీవో రహ్మతుద్దీన్, ముడుమాల పాఠశాలను ఎంపీడీవో జానయ్య గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనం పరిశీలించారు. అనంతరం వడ్వాట్ నర్సరీ, కమ్యూనిటీ ప్లాంటేషన్ తనిఖీ చేశారు.

పోషకాహారంపై అవగాహన కల్పించాలి

- కలెక్టర్ సిక్తా పట్నాయక్

నారాయణపేట టౌన్, ఏప్రిల్ 10 : అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పోషకాహారం ఇతర సేవలను వినియోగించుకునేలా ప్రజలలో విస్తృతంగా అవగాహన కల్పించాలని కలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు. గురువారం పట్టణంలోని కలెక్టర్ కార్యాలయంలో పోషణ పక్షం-2025 వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోషణపక్షం కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఈనెల 8 నుంచి 22వ తేదీ వరకు మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులు పోషకాహార లోపాన్ని అధిగమించేందుకు గ్రామ స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో డీడబ్ల్యూవో జయ, సీడీపీవోలు వెంకటమ్మ, సరోజిని, వెంకటేశ్వరమ్మ, సూపర్ వైజర్లు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న కలెక్టర్ సిక్తాపట్నాయక్

సమతుల్య ఆహారంతోనే ఆరోగ్యం

- చైనీస్, జంక్‌ఫుడ్‌కు దూరంగా ఉండాలి
- పీయూ పీజీ కాలేజ్ ప్రిన్సిపాల్ మధుసూదన్‌రెడ్డి

మహ బూబ్‌నగర్ కలెక్టరేట్, ఏప్రిల్ 10: ఆధునిక పాశ్చాత్య పోకడల నేపథ్యంలోనే యువత ఆహార, ఆరోగ్య అలవాట్లలో పెను మార్పులు విపరీత ఆందోళన కల్గిస్తున్నామని పాలమూరు యూనివర్సిటీ పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డా.మధుసూదన్ రెడ్డి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ మహిళా డిగ్రీ కళాశాలలో వృక్షశాస్త్ర విభాగం, ఆప్లైడ్ న్యూట్రిషన్ సంయుక్తం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'సమతుల ఆహార సాధనకు ప్రయోగాత్మక, ఆరోగ్యకర ఆహారపు అలవాట్లు' అంశంపై ఏర్పాటు చేసిన రాష్ట్రస్థాయి కార్యశాలకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లా డారు. చైనీస్ ఫుడ్స్, చైనీస్ నూడుల్స్, చైనీస్ సాల్ట్, జంక్‌ఫుడ్స్‌కు యువత దూరంగా ఉండాలని సూచించారు. గౌరవ అతిథిగా హాజరైన డీఎంహెచ్‌వో కృష్ణ మాట్లాడుతూ సమతుల్య ఆహారం ఆరోగ్య దాయకమన్నారు. యువతముఖ్యం గా వ్యాయామం, నడక, జీవన శైలితో వ్యాధులకు దూరంగా ఉండవచ్చని తెలిపారు. మెటర్నల్ హెల్త్, న్యూట్రిషన్ ప్రోగ్రాం అధికారి భాస్కర్‌నాయక్, రీసోర్స్ పర్సన్స్ సుజిత, గౌత మిరెడ్డి, ప్రతిభ తదితరులు ఆహారం, ఆరోగ్యంపై వివరించారు. మహిళలు తీసు కోవాల్సిన జాగ్రత్తలపై విశదీకరించారు. అనంతరం వర్క్‌షాప్ సావనీర్ ఆవిష్కరించారు. కార్యక్రమాల్లో కళాశాల ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్, వర్క్‌షాప్ కన్వీనర్, వైస్ ప్రిన్సిపాల్ అమీనా ముంతాజ్ జహాన్, వృక్షశాస్త్ర విభాగం అధ్యాపకులు సుధీర్, శ్వేతా రాణి, త్రివేణి, సుకీర్తి, అప్లైడ్ న్యూట్రిషన్ విభాగం అధ్యాపకురాలు సొనాలి మార్గరేట్ పాల్గొన్నారు.

సావనీర్ ఆవిష్కరిస్తున్న ముఖ్య అతిథులు, ప్రిన్సిపాల్

గెస్ట్ లెక్చరర్ పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

మహ బూబ్‌నగర్ కలెక్టరేట్, ఏప్రిల్ 10: తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాలల్లో 2024-25 విద్యా సంవత్సరానికి గెస్ట్ లెక్చరర్లుగా బోధించేందుకు అర్హులైనవారి నుంచి దర ఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు టీడబ్ల్యూ గురుకుల ప్రాంతీయ సమన్వయ అధికారి కల్యాణి తెలిపారు. మహబూబ్‌నగర్ (మహిళలు), నాగర్‌కర్నూల్ (పురుషులు) గురుకుల కళాశాలల్లో కెమిస్ట్రీ, ఫిజిక్స్, హిస్టరీ, కామర్స్, తెలుగు, ఇంగ్లిష్, కంప్యూటర్ సైన్స్, ఎకానమిక్స్, లైబ్రరీయన్ తదితర మొత్తం 13 పోస్టులు అందుబాటులో ఉన్నాయన్నారు. సబ్జెక్టుల్లో పీజీ 55శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించి సెట్, నెట్, పీహెచ్‌డీ ఉన్న అభ్యర్థులు అర్హులని తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు మహబూబ్‌నగర్ అప్పన్నపల్లి తిరుమల హిల్స్‌లోని టీటీడబ్ల్యూర్ డీసీ నుంచి దర ఖాస్తు ఫారం పొందాలన్నారు. పూరించిన దరఖాస్తుతోపాటు విద్యార్హత ధ్రువీకరణ పత్రాలు జతచేసి ఈనెల 16వ తేదీ సాయంత్రం 4గంటల లోగా అందజేయాలని సూచించారు. ఈనెల 17న నిర్వహించే డెమోకు హాజరు కావాలని, దరఖాస్తు చేసిన వారిలో సెట్, నెట్, పీహెచ్‌డీ అభ్యర్థులు అందుబాటులో లేని పక్షంలో పీజీ అభ్యర్థులకు అవకాశం కల్పిస్తామని తెలిపారు. మరింత సమాచారం కోసం ఫోన్ నెంబర్లు 7901097704, 9848616564ను సంప్రదించాలని పేర్కొన్నారు.

ఓపెన్‌స్కూల్ కోఆర్డినేటర్‌పై రాద్ధాంతం సరికాదు

మహ బూబ్‌నగర్ కలెక్టరేట్, ఏప్రిల్ 10 : పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహింపబడుతున్న తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ జిల్లా కోఆర్డినేటర్ పోస్టుపై ప్రభుత్వ మేనేజ్‌మెంట్ ఉపాధ్యాయ సంఘం చేస్తున్న రాద్ధాంతం సరికాదని ఉపాధ్యాయ సంఘాల ఐక్య వేదిక నాయకులు ఖండించారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఆర్వీఎం సమావేశ మందిరంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లా డారు. సమావేశంలో ఉపాధ్యాయ సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

మహ బూబ్‌నగర్ కలెక్టరేట్, ఏప్రిల్ 10: మే డే సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమల రంగంలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన మేనేజ్‌మెంట్, శ్రామిక వర్గాల అభ్యున్నతి కోసం వారి ప్రశంసనీయమైన సేవకు గుర్తింపుగా కార్మిక సంఘాల నాయకులు, కార్మికులకు శ్రమ శక్తి అవార్డులు అందించనున్నట్లు మహబూబ్‌నగర్ ఉప కార్మికశాఖ కమిషనర్ చంద్ర శేఖర్ తెలిపారు. ఇందులో భాగంగానే ఉత్తమ మేనేజ్‌మెంట్, శ్రమ శక్తి అవార్డులకు అర్హులైనవారి నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు తెలిపారు. ఈనెల 15వ తేదీ సాయంత్రం 5గంటల్లోగా కలెక్టరేట్ రూమ్ నెం.223 లో అందజేయాలన్నారు.

టీబీరోగులకు కిట్ల పంపిణీ

నవాబ్‌పేట, ఏప్రిల్ 10: మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన టీబీ రోగులకు వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యలంలో గురువారం పోషకాహార(న్యూట్రిషన్) కిట్లను పంపిణీ చేశారు. ప్రభుత్వ దవాఖాన ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మండల వైద్యాధికారి శ్రావణ్‌కుమార్ కిట్లను అందజేసి మాట్లాడారు. క్షయ రోగులు మందులతోపాటు బలవర్ధకమైన ఆహారం తీసుకుంటే వ్యాధి త్వరగా తగ్గి పోయే అవకాశం ఉందని తెలిపారు.

పోక్సో కేసులో 26ఏండ్ల జైలు శిక్ష

- బాధితురాలికి రూ.5లక్షల పరిహారం

నారాయణ పేట, ఏప్రిల్ 10 : పోక్సో కేసులో నేరం రుజువు కావడంతో నారాయణపేట జిల్లా ప్రధాన న్యాయ మూర్తి మహ్మద్ అబ్దుల్ రఫీ నిందితుడికి 26ఏండ్ల 6నెలల కఠిన కారాగార జైలు శిక్షతోపాటు రూ.8వేల జరిమానా, బాధితురాలికి ప్రభుత్వం నుంచి రూ.5లక్షల పరిహారం ఇవ్వాలని తీర్పు ఇచ్చినట్లు ఎస్పీ యోగేశ్ గౌతమ్ గురువారం ప్రకటనలో పేర్కొన్నారు. ధన్వాడ మండలానికి చెందిన మైనర్ బాలిక తన చెల్లెలితో కలిసి 16 మార్చి 2024న సంతబజారుకు చెప్పులు కొనుగోలు చేసేందుకు వెళ్లారని, ఇదే సమయంలో మండల కేంద్రానికి చెందిన టప్పా భాను మైనర్ బాలికను బలవంతంగా లాక్కెళ్లాడన్నారు. చిన్న కూతురు ఒక్కతే తిరిగి ఇంటికి రావడంతో అక్క ఎక్కడికెళ్లిందని తల్లి అడుగగా, ఒకతను బలవంతంగా తీసుకెళ్లాడని చిన్న కూతురు చెప్పిందన్నారు. మరుసటి రోజు మధ్యాహ్నం 3గంటల ప్రాంతంలో ఇంటికి వచ్చిన బాలికను ఎక్కడికెళ్లావని తల్లి ప్రశ్నించగా, ఓ వ్యక్తి పాడుబడిన ఇంట్లో బంధించి అనేకసార్లు శారీరకంగా బలవంతం చేశాడని, ఎవరికైనా చెబితే చంపేస్తానని బెదిరించాడని వాపోయిందన్నారు. తన కూతుర్ని బలవంతంగా లాక్కెళ్లి లైంగిక దాడికి పాల్పడిన వ్యక్తిపై చర్యలు తీసు కోవాలని ధన్వాడ పోలీస్‌స్టేషన్లో బాధితురాలి తల్లి ఫిర్యాదు చేసింది. ఈ మేరకు ఎస్సై రమేశ్ కేసు నమోదు చేయగా, సీఐ రాజేందర్ రెడ్డి విచారణ చేపట్టి కోర్టులో చార్జిషీట్ నమోదు చేశారు. కోర్టులో సాక్షులను ప్రవేశపెట్టగా, పబ్లిక్ ప్రాసి క్యూటర్ ఆకుల బాలప్ప కోర్టులో వాదనలు వినిపించగా, నేరం రుజువు కావడంతో గురువారం నారాయణపేట జిల్లా ప్రధాన న్యాయ మూర్తి నేరస్తుడికి శిక్ష ఖరారు చేసినట్లు ఎస్పీ వెల్లడించారు. ఈ కేసులో నిందితుడికి శిక్ష పడేందుకు కృషి చేసిన పోలీస్ అధికారులను, పబ్లిక్ ప్రాసి క్యూటర్‌ను, కోర్టు లైజనింగ్ ఆఫీసర్, కోర్టు డ్యూటీ అధికారులను ఎస్పీ అభినందించి త్వరలో రివార్డు అందించడం జరుగుతుందన్నారు.

రెండు క్వింటాళ్ల నకిలీ పత్తి విత్తనాల పట్టివేత

నకిలీ విత్తనాలను స్వాధీనం చేసుకుంటున్న పోలీసులు

మక్తల్, ఏప్రిల్ 10: వానకాలం సీజన్‌లో రైతులకు నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ యోగేశ్ గౌతమ్ అన్నారు. గురువారం నర్వ మండలం లంకాలలో నకిలీ విత్తనాలు అమ్ముతున్నారన్న నమ్మదగిన సమాచారం మేరకు, టాస్క్‌ఫోర్స్, నర్వ పోలీసులు, అగ్రికల్చర్ అధికారులు సంయుక్త దాడులు నిర్వహించి నకిలీ విత్తనాలను స్వాధీన పర్చుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ లంకాలకు చెందిన కుర్వ బాలరాజు పొలంలోని షెడ్డులో ఐదు బ్యాగుల్లో ఉన్న నకిలీ పత్తి విత్తనాలను స్వాధీనం చేసుకోగా, వ్యవసాయ అధికారి అఖిలా రెడ్డి పంచనామా చేసి ఫిర్యాదు చేశారు. దీంతో నర్వ ఎస్సై కుర్మయ్య కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. నాసిరకం ఎరువులు, విత్తనాలను విక్రయిస్తున్న వారి సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు అందించాలన్నారు.

భర్తతో గొడవపడి భార్య ఆత్మహత్య

బాలానగర్, ఏప్రిల్ 10: భర్తతో గొడవపడి ఓ భార్య ఆత్మహత్య చేసుకున్న ఘటన గురువారం బాలానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని హేమాజూర్‌లో చోటుచేసుకున్నది. ఎస్సై లెనిన్ కథనం ప్రకారం.. హేమాజూర్‌కు చెందిన బర్రె జంగమ్మ (35) గ్రామ శివారులోని వ్యవసాయ బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నది. జంగమ్మ భర్త లక్ష్మయ్యతో తరచూ గొడవపడుతుండేది. ఈ కోవలోనే బుధవారం భార్య భర్తలు ఇద్దరూ గొడవపడ్డారు. మధ్యాహ్నం రెండు గంటల ప్రాంతంలో లక్ష్మయ్య పీర్లగూడెంలోని జంగమ్మ సోదరుడు సత్తయ్యకు ఫోన్‌చేసి గొడవ విషయం చెప్పాడు. సాయంత్రం హేమాజూర్‌కు వెళ్లిన సత్తయ్య జంగమ్మ, లక్ష్మయ్యకు సర్దిచెప్పాడు. అయినా ఆమె వినలేదు. దీంతో సత్తయ్య బావ లక్ష్మయ్యను తీసుకుని పీర్ల గూడెం వెళ్లాడు. ఇద్దరు పిల్లలతో ఇంట్లోనే ఉన్న జంగమ్మ తెల్లవారు జామున కనిపించకుండా పోయింది. అనుమానంతో చుట్టుపక్కల గాలించిన కుటుంబ సభ్యులకు గ్రామశివారులోని వ్యవసాయ బావిలో జంగమ్మ మృతదేహం కనిపించింది. మృతురాలి సోదరుడు సత్తయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

ఆటో చోరీ కేసులో నిందితుడు అరెస్టు

జడ్చర్ల టౌన్, ఏప్రిల్ 10: పట్టణంలోని నిమ్మబావిగడ్డ ప్రాంతంలో ఆటో చోరీకి పాల్పడిన నిందితుడిని అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం.. నిమ్మబావ